కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

మధిరరూరల్, అక్టోబర్20: మండల పరిధిలోని మాటూరు గ్రామంలో విద్యానగర్‌కాలనీ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వరరావు, మాజీఎంపీటీసీ మేడిశెట్టి నాగేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు పళ్లపాటు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్, మధిర అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమలరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటూరు గ్రామం నా దత్తత గ్రామం. గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎల్ఈడీ కాంతులతో వీధులు కళకళలాడుతున్నాయన్నారు. ఎలక్షన్ సమయంలో టూరిస్ట్‌గా వచ్చే నాయకులకు మరొక్కసారి నమ్మి పోసపోవద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, కరివేద సుధాకర్‌రావు, రావూరి రామారావు, ఆళ్ల నాగబాబు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో లింగాల కమల్‌రాజు, కొండబాల కోటేశ్వరరావు

అభివృద్ధి, సంక్షేమానికి మద్దతు నివ్వాలి

మధిర పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు ప్రచారం

మధిరటౌన్, అక్టోబర్ 20: కారు గుర్తుకు ఓటేసీ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమానికి మద్దతుగా నిలవాలని మధిర బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు కోరారు. శుక్రవారం మధిర మున్సిపాలిటీలో ఆయన విస్తృతంగా ప్రచారం చేపట్టారు. నియోజకవర్గ కేంద్రమైన మధిర పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు, మినీట్యాంక్ బండ్ నిర్మాణం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు సహా, పార్కుల ఏర్పాటు లాంటి కోట్లాది రూపాయల అభివృద్ధి అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. రానున్న రోజుల్లో మీ అందరి సహకారంతో మధిర పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మల్లాది వాసు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో లింగాల కమల్‌రాజు, నాయకులు

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

వైరా టౌన్, అక్టోబర్20 : వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ గెలుపే ధ్యేయంగా 3వ వార్డులో శుక్రవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. తొలుత పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కేసీఆర్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఎవరెన్ని చెప్పినా కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి ని చేయాలని, తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేనివిధంగా అమలు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏదునూరి పద్మజ, శ్రీనివాస్, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, మాదినేని దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, సీనియర్ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, మరికంటి శివ, కారుకొండ బోస్, తోటకూర వీరబాబు, వల్లెపు రాము, దాసరి శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

విస్తృతంగా వాహనాల తనిఖీ

చింతకాని, అక్టోబర్ 20 : మండల పరిధిలోని పందిళ్లపల్లి, జగన్నాథపురం గ్రామాల వద్ద ఎస్సై ఆలకుంట రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం ఏ వ్యక్తి వద్ద అయినా రూ.50 వేలకు మించి నగదు ఉంటే తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

చింతకాని, అక్టోబర్ 20 : మత్కేపల్లి నామవరం గ్రామానికి చెందిన ఓ కిరాణ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను ఎస్సై ఆలకుంట రాజేందర్ సిబ్బందితో కలసి గురువారం రాత్రి పట్టుకున్నారు. ఎస్సై మాట్లాడుతూ రూ.2,810ల విలువ చేసే మద్యం బాటిళ్లను సీజ్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామని చెప్పారు. సదరు కిరాణ దుకాణ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చింతకాని : జగన్నాథపురంలో వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై, సీజ్ చేసిన మద్యంబాటిళ్లతో ఎస్సై

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

సరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం, అక్టోబర్20: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం వేంకటేశ్వర స్వామి ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సామూహిక అక్షరాభ్యాసాలు, సరస్వతి దేవీకి ప్రత్యేక పూజలు , పద్మావతి అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల విజయదేవ శర్మ, ముఖ్యఅర్చకుడు మురళీమోహనశర్మ, రాజీవ్‌శర్మ, వేదపండితులు, ఆలయ పర్యవేక్షకులు కే.విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

మధిరటౌన్, అక్టోబర్ 20: స్థానిక 22వ వార్డులో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, ఆలయ చైర్మన్ శంకరాచారి ప్రారంభించారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారు సరస్వతి దేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కపిలవాయి జగన్మోహన్‌రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చింతకాని, అక్టోబర్ 20 : పలు గ్రామాల్లో వాడవాడలా కొలువుదీరిన దుర్గామాత అమ్మవారు సరస్వతిదేవి అలంకారంలో దర్శనమివ్వగా భక్తులు శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. దుర్గాదేవికి కమిటీ ఆధ్వర్యంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు.పలు గ్రామాల్లో దుర్గాదేవి మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

చింతకాని : సరస్వతిదేవి అలంకారంలో..

ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు

బోనకల్లు : బతుకమ్మలు ఆడుతున్న మహిళలు, చిన్నారులు, ప్రభుత్వ కళాశాల ఆవరణలో బతుకమ్మలతో మహిళలు

బోనకల్లు, అక్టోబర్20: గ్రామాల్లో మహిళలు ఉత్సాహంగా ఆటపాటలతో శుక్రవారం బతుకమ్మలు ఆడారు. రంగురంగుల పూలతో అమ్మవారిని బతుకమ్మలను తయారు చేసి దుర్గాదేవీ మండపాల వద్ద తీసుకొచ్చి పూజలు చేశారు. కోలాటాలు, నృత్యాలు చేస్తూ సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.

బోనకల్లు, అక్టోబర్ 20: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మహిళా ఉద్యోగులు ఆటపాటలతో ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో బయ్యవరపు అశోక్, పంచాయతీరాజ్ అధికారి శాస్త్రీ, ఏపీఎం పద్మలత, ఆర్ఐ లక్ష్మణరావు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, అక్టోబర్ 20 : శివుడోచ్చే వేళాయే చందమామ.. శివుడు రాక పాయే చందమామ అంటూ ఐసీడీఎస్ అంగన్‌వాడీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్లు బతుకమ్మ వేడుకలను మండల వైద్యాధికారి తోళ్ల వెంకటేశ్వర్లు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ ప్రారంభించారు. మండల వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, అక్టోబర్20: స్థానిక శ్రీశక్తిభవన్‌లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళా ఉద్యోగులు, సిబ్బంది శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలను తయారు చేసి పాటలు పాడి ఆటలు ఆడి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోనకల్లులో...

చింతకానిలో...

ఎర్రుపాలెంలో...